
ములగాడ సురేష్ కుమార్



బోర్డు చదువుకుంటూ ఆఫీసులోకి అడుగు పెట్టాడు చంద్ర. ఎదురుగా నలుగురు మనుషులు పడుకునేంత పెద్ద పాతకాలంనాటి చెక్కబల్ల, దాని వెనకాల ప్రేము కుర్చీలో, ఒంటికి నెప్పనిపించకుండా నాలుగు మెత్తటి దిండ్లు వేసుకుని కూర్చుని, ఫోను మాట్లాడుతున్నాడు ఓ గారపళ్ళ పెద్దమనిషి. ఎంతకీ అతను ఫోను మాట్లాడ్డం తెగకపోయేసరికి తను లోపలికి రావడం చూడలేదేమో అని కొంచెం దగ్గరగా జరిగాడు చంద్ర. ఊహు! గారపళ్ళకి ఇదేం పట్టినట్టు లేదు. సరికదా జోరు ఇంకాస్త ఎక్కువైంది. ఇక లాభం లేదనుకుని "సార్" అన్నాడు చంద్ర.


బారెడంత నొసటిని మూరెడంత చిట్లించి, ఫోను ఆపకుండానే "లోపల లోపల" అన్నట్లు చేత్తో సైగ చేశాడు గారపళ్ళ కేండిడేటు. లోపలికి వెళ్ళమన్నాడేమో అనుకుని అతగాడు చూపించిన వైపుకి ఒక్క అడుగు వేశాడో లేదో, "ఓయి, ఎటూ?" అంటూ - కొంపలంటుకుపోతున్నాయన్నట్లు గావుకేక పెట్టి "ఎక్కడ చచ్చావురా దరిద్ర నారాయణా, ఒకసారి ఇలా తగలడు," వాడు రాగానే, "చూశావా, ఒక్క క్షణం నేను ఫోను మాట్లాడుతుండేసరికి, ఎవడు బడితే వాడు ఇష్టం వచ్చినట్లు పోతున్నాడు. వెధవ, నువ్వేమో బయటికి జారుకున్నావు. ఈయన ఎవడో మనమెవరం ఇక్కడ లేమన్నట్లుగా తిన్నగా సారు రూములోకి దూసుకుపోతున్నాడు, ఏమయ్యా పెద్దమనిషీ, ఏంటి లోపలికి దూసుకుపోతున్నావు" ఫోనుకి రెండు వేళ్ళు అడ్డంగా పెట్టి ఘీంకరించింది గారపళ్ళ భారీ ఆకారం.

ఈలోగా అటెండరు నారాయణ, "ఎవరు సారు మీరు, లోపలికి అట్ల డైరెక్టుగా పోకూడదు, సారు మమ్ముల కొప్పడుతాడు, లోపలికి బోయేడిది ఉంటే, ఇక ఇక్కడ ఈ చిన్న సారుని అడిగి పోవాలె" అన్నాడు తనకి అడ్డంగా నిలబడి చేయి చాచి. వాడికి నోటి సమాధానం కంటే, చేతి సమాధానమే

## టాటూస్

టాటూస్ అంటే పచ్చబొట్లు. ప్రస్తుతం ఇవి టాటూలుగా చెలామణీలోకి వచ్చేశాయి. అబ్బాయిల భుజాల మీద, అమ్మాయిల చేతుల మీద అందమైన డిజైన్లతో మెరుస్తూ చూపరులను మెస్మరైజ్ చేస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో ఈ టాటూ కల్చర్ అంతగా వ్యాపించకున్నా పట్టణాల్లో మాత్రం పాపులర్ అయింది. ఒకప్పుడు సమాజంలో కింది వర్గాలకే పరిమితమైన పచ్చబొట్లు ఇప్పుడు కొత్త డిజైన్లతో, స్టిక్కర్లతో అన్ని వర్గాలనూ అలరిస్తున్నాయి. టాటూ విరబూయని శరీర భాగం లేదంటే ఆశ్చర్యపడక్కరలేదు. చేతులమీద, వేళ్ళమీద, నుదుటిమీద, చుబుకం మీద, బుగ్గలు, భుజాలపైనా... ఓహ్ టాటూ లేని శరీర భాగం ఏది?



కొంత బాధగానే ఉంటుంది. కానీ తప్పదు మరి.

ఇలా మెషీన్‌తో వేసిన టాటూ జీవితాంతం ఉండిపోతుంది. దాన్ని తీసివేయటం, తుడపటం, చెక్కేయటం, ఇతర మార్గాల ద్వారా రిమూవ్ చేయటం కష్టం. లేజర్ టెక్నాలజీతో మాత్రమే దాన్ని తొలగించవచ్చు. అయితే అది కూడా పక్కా పద్ధతి కాదు.

### అసలు టాటూ ఎలా వేస్తారో...?

* నచ్చిన డిజైన్‌ను కేటలాగ్ నుంచి సెలెక్ట్ చేసుకోవాలి.
* టాటూ ఏ శరీరభాగం మీదైతే వేయించుకోవాలని అనుకుంటున్నారో అక్కడ వెంట్రుకలు లేకుండా ఆల్కహాల్‌తో రబ్‌చేసి షేవ్ చేస్తారు.
* థర్మల్ ఫాక్స్ యంత్రంతో స్టెన్సిల్ తయారుచేస్తారు.
* స్టెన్సిల్ తయారవ్వగానే దాన్ని స్టిక్ డియోడరెంట్ సాయంతో అంటిస్తారు.
* అది శరీరానికి అంటుకోగానే టాటూ మెషీన్‌తో ఆ డిజైన్‌ని శరీరం మీద ముద్రిస్తారు..
* అందుకు మ్యాగ్నమ్ అనే సూదుల్ని ఉపయోగిస్తారు.

### మెహందీ టాటూలపై ఎందుకు మోజు?

* నీటిని ఇంటి వద్ద కూర్చుని నచ్చినప్పుడు వేసుకోవచ్చు.
* సూదులు, వాటితో నొప్పి దూరం.
* నచ్చిన డిజైన్లు వేసుకోవచ్చు.
* ఖర్చు ఎక్కువ కాదు.
* శాశ్వతంగా ఉంటుందని భయపడక్కర్లేదు మహా ఉంటే రెండు మూడు వారాలు అంతే....

### మెహందీ టాటూకి కొన్ని జాగ్రత్తలు

* బట్టల సబ్బు తగలకుండా జాగ్రత్త పడాలి.
* కనీసం కొన్ని గంటలైనా విశ్రాంతి అవసరం.
* టాటూకి బీట్‌రూట్ జ్యూస్‌రాస్తే అందంగా కనిపిస్తుంది.
* సూదుల్ని సరిగ్గా క్లీన్ చేసి వేయకపోతే ఇన్‌ఫెక్షన్, ఇతర వ్యాధులువచ్చే అవకాశం ఉంది.

- డి. భరణి

అందుకని..."

"ఈ సారుదా," అప్పుడే కొత్తగా మొదటిసారిగా చూస్తున్నట్లు చంద్ర వైపు ఓ చూపు చూసి "మనదగ్గరకేడ వచ్చింది, రాలే"దని తేల్చి పారేశాడు గారపళ్ళు.

"నేను చెప్పలేదూ, మా దగ్గరికి రాలేదు చంద్రా, వస్తే వెంటనే చూసి నేను క్లియర్ చేస్తానుగా, 'నువ్వేం వర్రీ కాకు, సరేనా" ఇంక వెళ్ళు అన్నట్లుగా లేచి నిలబడి షేక్‌హాండ్ కోసం చెయ్యి చాచాడు సన్యాసిరావు.

బయటికి వచ్చాడన్నమాటేగాని చంద్రలో ఒకటే ఆశ్చర్యం. మనిషిని చూడగానే ఫైలు రాలేదంటే రాలేదని అలా ఖచ్చితంగా ఎలా చెప్పగలిగాడు. అది తను ప్రమోట్ చేస్తున్న "అమరావతి అగ్రో ఫుడ్స్" తాలూకు ఫాక్టరీ డ్రాయింగ్స్ ఫైలు, వివరాలు కూడా అడగకుండానే సారు ఫైలు రాలేదా అని సన్నాసిగాడు అడగడమేమిటి వాడు రాలేదని మొహం చూసి చెప్పడమేమిటి? అంతా అయోమయంగా ఉంది. అదేమాట అన్నాడు చంద్ర, కంపెనీ స్టాఫర్ మూర్తితో.

"సన్యాసిరావు వట్టి డబ్బు మనిషని అందరూ అంటూండగా విన్నాను సార్, వెళ్ళినవారు ఎలానూ వెళ్ళారు, ఏదైనా కొంత మొహాన పారెయ్యకపోయారా?" అన్నాడు మూర్తి.

"నీకేమైనా మతిపోయిందా, సన్యాసిరావు నా క్లాస్‌మేటయ్యా మూర్తీ, పైగా మా ఊరివాడేను. నా దగ్గర డబ్బుకి కక్కుర్తి పడతాడంటావా? చంద్ర సందేహానికి మూర్తి ఏమీ మాట్లాడకపోయినా, మరో పదిహేను రోజుల తరువాత సమాధానం దొరికింది.

మళ్ళీ సన్యసిరావు రూముకి వెళ్లిన చంద్రకి, "ఇంకా ఫైలు రాలేదనే" చెప్పాడు సన్యాసిరావు.

ఉసూరుమని మెట్లు దిగుతున్న చంద్రకి, క్యాంటీను వైపు భారంగా అడుగులు వేసుకుంటూ వెళుతున్న గారపళ్ళ శరగోపం,తన ఫైలు చూసే సెక్షన్ క్లర్క్ కనబడ్డారు, చంద్ర వారివైపు పరుగులు పెట్టాడు.

"నమస్కారం సార్, అయిపోయిందా మీ ఫైలు పని" అప్పటికి తను చేసిన పనికి ఆరువేలు తిని జీర్ణించుకున్న క్లర్క్ పలుకరించాడు.

"లేదన్నట్లు" తలూపాడు చంద్ర.

"ఫైలు నువ్వేమో పంపానన్నావు, రావుగారు తన దగ్గరకు అధింకా రాలేదంటున్నారు"

"అవునవును, మా దగ్గరకైతే రాలేదు" శరగోపం తల ఎద్దులా ఆడిస్తూ చెప్పాడు.

"ఎప్పుడో మూడు నెలల క్రితమే ప్రోసెస్ చేసేసి మీకు పుటప్ చేశాం సార్ ఫైలు, మరి.. ఎందుకు రాలేదో, ఆ డిస్పాచ్‌లో అడిగారా?"

"అడిగాను.." "వెళ్ళిపోయిందన్నారు."

"మరెక్కడికి పోయుంటుందబ్బా? ఇది పెద్ద ఓషన్ సార్, ఒక్కసారి మిస్ అయ్యిందంటే దొరకడం చాలా కష్టం"

"అంటే పోయిందా?" తన పరిశ్రమ రూపుదిద్దుకోవడానికి ప్రాణాధికమైన డ్రాయింగ్స్ ఫైలు పోయిందేమోనన్న భయం చంద్ర కళ్ళల్లోకి దూసుకొచ్చింది.

"కంగారు పడకండి సార్, నేను మళ్ళీ ఒకసారి జాగ్రత్తగా చూస్తాను లెండి, ఎక్కడికీ పోదులెండి, మీరు రేపు ఓసారి వస్తారా చూద్దాం"

"నేను వస్తా' శరగోపం చంద్ర వైపు అదోలాంటి చూపు చూసి బయలుదేరాడు. ఆయన అలా వెళ్ళగానే చంద్రకూడా వెళ్లడానికి లేవబోతుండగా, క్లర్క్ సైగచేసి కూర్చోబెట్టాడు.

"నువ్వెక్కడ పప్పుముద్దవయ్యా మగడా! ఫైలు గొడవ నీకంత అర్థంటు లేనట్టుందే చూస్తుంటే"

"అయ్యయ్యో, ఎంతమాట, ఆ ఫైలు నా పరిశ్రమకి జీవనాధారం, చాలా అవసరం"

"మరి అలా బెల్లం కొట్టిన రాయిలాగా కూర్చుంటావేమిటయ్యా, శరగోపం వెళ్ళిపోతుంటే"

"అంటే ఫైలు శరగోపం దగ్గర ఉందంటారా?"

"అవునయ్యా అమాయక చక్రవర్తీ, వెళ్ళి ఆయన పనిచేసి, నీ పని చేసుకో వెళ్ళు"

"ఎంత ఇవ్వాలంటారు?"

"ఎంత తెచ్చావు?"

"ఆ!"

"ఆదేనయ్యా, కొంచెం ఎక్కువే ఉంటాది మరి, నా లాగా ఉత్తినే చెయ్యడెవడూ!"

* * *

అలా ఓ 15 వేలు చేతులు మారాక శరగోపం ఫైలు కదిపాడు. ఇది జరిగిన నాలుగు రోజుల తరువాత సన్యాసిరావు దగ్గరకి వెళ్ళి కలిసాడు చంద్ర.

"రారా రాము రా.. అన్నట్లు నీ ఫైలు.."!

"మీ దగ్గరకి వచ్చిందని శరగోపం చెప్పాడు."

"అవునవును. వచ్చింది, చూశాను. చూశాను కానీ, ఏమిటి రాము, ఆ డ్రాయింగ్స్, ఏమిటవి? ఆ"

"ఏమి ప్రాబ్లం లేదే, అన్ని రూల్స్ అనుసరించి, ఎక్కడా చిన్న డీవియేషన్ లేకుండా జాగ్రత్రపడ్డాం కూడాను" చంద్రకి ఆవేశం తన్నుకొచ్చింది.

"అలా అని నువ్వు చెప్పేస్తే అయిపోయిందా" సన్యాసిరావు నవ్వులోనూ వ్యంగ్యముంది.

"కాదు రావు, మీ క్రింది వారందరూ కూడా చూసి, మీకు ఫార్వర్డ్ చేశారు."

"వీళ్ళా" గట్టిగా నవ్వాడు సన్యాసిరావు, శరగోపం కేసి చూపిస్తూ "మేనేజ్ చేశావా" అన్నాడు.

"లేదు లేదు" కంగారుపడ్డాడు చంద్ర.

"పర్వాలేదులే, కాకపోతే, ఇప్పుడు గవర్నమెంటు చాలా స్ట్రిక్ట్ అయింది. ముఖ్యంగా ఇండస్ట్రీస్ విషయంలో చాలా చాలా పర్టిక్యులర్‌గా ఉంటున్నారు, అంతా సి.యం. ఇనస్ట్రక్షన్స్. పట్టిపట్టి చూస్తున్నాడు. తరువాత ఏం తేడాలొచ్చినా ముందు మా తల తీసేస్తారు." ఏదైనా ఇండస్ట్రీకి అప్రూవల్ ఇచ్చేముందు, థరోగా చెక్ చేయకుండా ఇవ్వొద్దని ఆర్డర్స్"

"అంటే"

"ఒకసారి, ప్లానింగ్ విజిలెన్స్ ఆఫీసర్‌కి రిఫర్ చేస్తాను. అతను ఓ.కే. అంటే, ఇక మనకి ఏ బాధా ఉండదు. ఎలాగూ ఓపిక పట్టావు, మరో రెండు రోజులు ఆగు!" అని శరగోపం వైపుకి తిరిగి, "అలా అని వెంటనే నోట్ పుటప్ చేయవయ్యా" అన్నాడు. ఇకచేసేదేమీ లేనట్లు, బయటికి నడిచిన చంద్రని చప్పట్లు కొట్టి పిలిచాడు శరగోపం.

"ఏంటి వెళ్ళిపోతున్నావు" గారపళ్ళకి పెన్సిల్ కొనని రాస్తూ అడిగాడు.

"మళ్ళీ రెండు రోజుల తరువాత వస్తాను".

"ఎందుకు?"

"ఎవరికో రిఫర్ చేస్తానన్నాడు కదా, అది వచ్చేటప్పటికి వస్తాను".

"ఇంత తెలివితక్కువవాణ్ణి నా సర్వీసులో చూడలేదు, విజిలెన్సుకి రిఫర్ చేయడమంటే మాటలా? అసలు ఓ సంగతి తెల్సా నీకు. ఇప్పుడక్కడ విజిలెన్సు ఆఫీసరే లేడు. పోస్టు ఖాళీగా పడి ఉంది. గవర్నమెంటు ఆ పోస్టులోకి ఒకడ్ని వేసేదెప్పుడూ, ఆయనగారు నీ ఫైలు చేసేదెప్పుడూ, ఇదంతా అయ్యేదేనా? ఇదిగో చూడూ, రెండు రోజులు కాదు, రెండేళ్ళు ఆగిరా.. పో"

"మరి సన్యాసిరావు, అలా అన్నాడేంటి?"

"లేకపోతే, ఆఫీసర్లు ఇంకెలా అంటారయ్యా?"

"కానీ, అదే, అంటే, ఏదైనా ఇస్తే తప్ప పని అవదంటారా?"

"తప్పదు మరి!"

"ఎంత"

రెండు నిమిషాలు శరగోపం ఏమి మాట్లాడలేదు. చంద్ర వైపే చూస్తూ ఉన్నాడు.

"మామూలుగా అయితే, నాలుగు లేదా అయిదు పుచ్చుకుంటాడు"

"ఓస్, ఇంతేనా, మీకంటే మీ సారే తక్కువన్నమాట"

శరగోపం, కళ్ళజోడు పైనుంచి కోరగా చూసి, గారపళ్ళని మళ్ళీ పెన్సిల్‌తో రాస్తూ

"నాలుగంటే, లకారాలు బాబూ, లక్షలు!!"

"నాలుగు లక్షలా, చాలా ఎక్కువ".

"సరే అయితే, రెండేళ్ళు ఆగి తరువాత రా, వెళ్ళు".

"అదికాదు, ఏమన్నా తగ్గించమని".

"నేను అతని చిన్నప్పటి ఫ్రెండ్‌ని"

"అలాగా, అయితే రేపు సాయంత్రం రా, మాట్లాడి చెప్తా."

మర్నాడు ఆఫీసులో చంద్రని చూడగానే "మారుతి కార్ల రేట్లు తగ్గటం నీ అదృష్టమయ్యా" అన్నాడు శరగోపం.

"అదేమిటి శరగోపం"

"ఎప్పటినుండో మోజుపడుతున్నాడు పాపం...అదిచ్చెయ్యి నీ పని అయిపోతుంది"

"అంటే దాదాపు రెండు లక్షలన్నమాట"

"భలే అదృష్టమయ్యా నీది, ఫ్రెండువి కదా అని సగానికి సగం తగ్గించేశాడు."

లోపలికి వెళ్ళి సన్యాసిని నాలుగు దులుపుదామనుకున్నాడు చంద్ర. కాని లాభం లేదని వెనక్కి వచ్చేశాడు.

* * *

ఊళ్ళో నడుస్తుంటే బుగ్గల తాత ఎదురొచ్చాడు చంద్రకి.

"ఏరా చంద్రా, బంగారంలాంటి పొలం అమ్మేశావట కదా? బేరం అయిపోయిందా?"

'అయ్యింది తాతా! కంపెనీకి డబ్బు అవసరం పడి, అమ్మెయ్యాల్సి వచ్చింది"

"ఏమిటో, మీ నాన్న ఓహో అని గొప్పలు చెపుతాడుగానీ, నీకు ఓ గవర్నమెంటు ఉద్యోగం వేయించలేకపోయాడు. అటుచూడు, నీతోపాటు చదువుకున్న సన్నాసిగాడు, సర్కారు కొలువులో చేరి ఎంత పైకి వచ్చాడో, నువ్వేమో ఉన్నదీ లేనిదీ అమ్ముకుంటున్నావు"

"సన్యాసి వచ్చాడా?"

"ఆ. ఆనాటి నుండీ కష్టపడి కూడబెట్టీ కూడబెట్టీ, మొన్నే కొత్త మారుతీకారు కొన్నాట్ట, అందులోనే పెళ్ళాంతో మన ఊరు వచ్చాడు, అందర్నీ చూసి పోదామనట. చూస్తుంటే భలే ముచ్చటేసిందనుకో!"

బుగ్గల తాత మాటలకి, చంద్ర చిరునవ్వు నవ్వాడు. తెరలు తెరలుగా ఆ నవ్వు పెద్దదైంది, అలా పగలబడి నవ్వుతూనే ఉన్నాడు చంద్ర.

ఎందుకు అతనలా నవ్వుతున్నాడో తెలియని తాత నివ్వెరపడి చూస్తున్నాడు. *

